# 18

# యేసువైపు మరొక చూపు

## (యోహాను 16)

*“ఆయన శిష్యులు – ఇదిగో ఇప్పుడు నీవు గూఢార్థముగా ఏమియు చెప్పక స్పష్టముగా మాటలాడుచున్నావు. సమస్తము ఎరిగినవాడవనియు, ఎవడును నీకు ప్రశ్న వేయనగత్యములేదనియు, ఇప్పుడెరుగుదుము, దేవునియొద్దనుండి నీవు బయలుదేరి వచ్చితివని దీనివలన నమ్ముచున్నామని చెప్పగా యేసువారిని చూచి – మీరిప్పుడు నమ్ముచున్నారా? ఇదిగో మీలో ప్రతివాడును ఎవని ఇంటికి వాడు చెదరిపోయి నన్ను ఒంటరిగా విడిచిపెట్టు గడియ వచ్చుచున్నది, వచ్చేయున్నది; అయితే తండ్రి నాతో ఉన్నాడు గనుక నేను ఒంటరిగా లేను” (29–32 వచనాలు).*

యేసు సిలువ మరణము దగ్గరకు వచ్చుచుండినప్పుడు, ఆయన ఉపమాన రూపముగా ఇంక మాటలాడనని తన అపొస్తలులతో చెప్పెను. అనగా, ఆయన ఉపమాన రూపముగా మరుగుచేసి వారికి అర్థము కాకుండ మాట్లాడనని చెప్పాడు. అంతము కనుచూపుమేరలో ఉండెను, మరియు ఎంతో స్పష్టముగా మాటలాడుటకు నిర్ణయించుకొనెను ఎందుకనగా ఏమి జరుగబోవుచుండెనో ముందున్న ఆ దుఃఖము స్పష్టముగా మరియు నిబ్బరముగా తెలియజేయవలసియుండెను. దుఃఖములో ముంచు యేసు మరణపు ప్రభావము తట్టుకొనునట్లు వారిని సిద్ధపరచుటకు స్పష్టముగా మాటలాడుట అవసరమైయుండెను.

ఆయన వారి అవధానమును తన స్పష్టమైన మాటలవైపు లాగుటలో వాస్తవము ఆయన స్పష్టముగా ఎన్నటికీ ఈ విధముగా వారితో మాట్లాడడం కాదు. ముందున్న రోజులలో, ఆయన వారితో మరి యింకా ఎక్కువ స్పష్టముగా మాట్లాడుతాడు. ఆయన వాగ్దానము ప్రస్తుతం జరుగుచుండిన చర్చమాత్రమే కాదు, పరిశుద్ధాత్మ వారికి తెలియజేయవలసి యుండెనని కూడ వాగ్దానము చేసియుండెను. పరిశుద్ధాత్మ యేసు జ్ఞాపకాలతో మరియు బయలుపరచిన విషయములతో వచ్చినప్పుడు, ఆయన వారికి తండ్రి ప్రణాళిక ప్రకారము ఏమి జరిగెనో మరియు ఏమి జరుగవలసియుండెనో దానిని గూర్చిన సత్యమును తెలియజేయును.

అపొస్తలులు, యేసు యొక్క స్పష్టమైన మాటలను ఈ సంభాషణలో గ్రహించి, వారు యిలా చెప్పారు, “ఇదిగో ఇప్పుడు నీవు గూఢార్థముగా ఏమియు చెప్పక స్పష్టముగా మాటలాడుచున్నావు. సమస్తము ఎరిగినవాడవనియు, ఎవడును నీకు ప్రశ్న వేయనగత్యములేదనియు, ఇప్పుడెరుగుదుము, దేవునియొద్దనుండి నీవు బయలుదేరి వచ్చితివని దీనివలన నమ్ముచున్నామనిరి” (16:29, 30). యేసు వారికి ఏమి చెప్పుచుండెనో అది సత్యము మరియు సంపూర్ణమైనదని వారు చూడగలిగిరి. ఇప్పుడు చెప్పినదానినిగూర్చి ఎవరూ ఆయనను అడుగలేదు. అపొస్తలులకు, మొదటి స్పష్టత ఆయన దైవత్వపు నిదర్శనమై ఉండెను.

ఆయన ఏమిచేయుచుండెనో వారి సమ్మతికి ఆయన ప్రత్యుత్తరమిచ్చాడు మరియు “మీరు యిప్పుడు విశ్వసిస్తున్నారా?” అనే ప్రత్యుత్తరం ద్వార యేసు చేసినవాటిని వారు ఒప్పుకొనుటకు మరియు ఆయన తండ్రి యొద్దనుండి వచ్చాడు అనే ఒప్పుకోలుకు జవాబిచ్చారు. వారు

చాలా ఎక్కువ తెలుసుకోవలసి ఉందని ఆయన వారినికోరారు. వారి విశ్వాసము వారు ఎదుర్కొనబోవు దానికి సరిపోదని వారు తెలుసుకోవాలని ఆయన కోరాడు. వారి విశ్వాసము మరియు అవగాహన కొద్దిగా ఉండెను, మరియు వారు కఠినముగా పరీక్షింపబడుదురు.

అపొస్తలులతో యేసు యొక్క ఈ చివరి సంభాషణ మనకు ప్రభువు యొక్క మరొక చిత్రమునిస్తుంది. అది మనలను సంతోషపరచును. ఈ చిత్తరువులో మనము ఏమి చూస్తాము?

## ఆయన స్పష్టముగా మాట్లాడుతాడు

*యేసు మన దైవికమైన రక్షకుడని ఆయన మనతో స్పష్టముగా మాట్లాడుతాడని మనము చూస్తాము.* యేసు ఎల్లప్పుడు బోధించు క్రీస్తు. ఆయన తన అపొస్తలులకు యిలా చెప్పాడు, "ఈ సంగతులు గూఢార్థముగా మీతో చెప్పితిని; ..." కాని తండ్రిని గూర్చి మీకు స్పష్టముగా తెలియజేయుదును (16:25). వెంటనే వారిమీదికి ఏమి రాబోతుందో దానిని గూర్చి ఆయన నెమ్మదిగా లోతైన అవగాహనలోనికి వారిని నడిపించుచుండెను. ముందుగా, అలంకార రూపముగా ఉపయోగించుతూ, అర్థముచేసుకొనగలిగిన దానిని వారికి అందించాడు. పరిస్థితులు అవశ్యముగా కోరుచుండెను గనుక ఇప్పుడు ఆయన వారికి ఎక్కువ చెప్పుచుండెను.

ముఖ్యముగా, యేసు పరిచర్య, బోధించు పరిచర్యయే. ఆయన ఒక పట్టణంనుండి మరొకపట్టణం వెళ్ళి, దేవుని రాజ్యం యొక్క రాకడను ప్రకటించాడు. ఆయన మూడు సంవత్సరములు శిష్యులతో సన్నిహితముగా గడిపాడు. "శిష్యుడు" నేర్చుకొనువాడు; లేఖనములలో ఈ పదము క్రీస్తు యొక్క విద్యార్థిని సూచిస్తుంది. అనుదినము శిష్యుడు నేర్చుకొని మరియు అభివృద్ధి చెందాలి. యేసు శిష్యులు తొందరగా నేర్చుకోనప్పటికీ, ప్రభువు వారికి ఎడతెగక బోధించుచుండెను. ఆయన మనకు అది చేస్తాడు. మనము నేర్చుకొనుటకు నిధానమైనప్పుడు, యేసు బోధిస్తూ ఉంటాడు. మన రక్షణ సంపూర్ణత మీద ఆధారపడి ఉందా? లేదు, అది యేసులో విశ్వాసము మరియు సత్యం మీద ఆధారపడి ఉంటుంది.

## ఆయన సహనముతో ఎదురు చూస్తాడు

*రెండవది, యేసు మన దైవ రక్షకునిగా ఆయన మనకొరకు సహనముతో ఎదురుచూస్తాడని మనము చూస్తాము.* ఆయన ఎల్లప్పుడు ఎదురుచూస్తున్న క్రీస్తు. యేసు అపొస్తలులను యిలా అడిగాడు, "మీరు ఇప్పుడు నమ్ముచున్నారా?" (16:31). ఆయన మరణపు గొప్ప కష్టము వారిని ముంచినప్పుడు వారి విశ్వాసము తప్పిపోవునని ఆయనకు తెలియును. ఆయన యిలా చెప్పాడు, "ఇదిగో మీలో ప్రతివాడును ఎవని ఇంటికి వాడు చెదరిపోయి నన్ను ఒంటరిగా విడిచిపెట్టు గడియ వచ్చుచున్నది; అయితే తండ్రి నాతో ఉన్నాడు గనుక నేను ఒంటరిగా లేను" (16:29-32).

ప్రేక్షకులుగా, యేసు తన అపొస్తలులతో సహనమును కోల్పోతాడని మనము ఎదురు చూచియుండవచ్చును. చివరికి ఆయన వారితో మూడు సంవత్సరముల గడిపి, బోధించుచు మరియు విశ్వసించుటకు వారిని నడిపించెను. ఇంకను, ఆయన యొక్క గొప్ప ప్రత్యక్షత సంభవించినప్పుడు భూమిమీద ఆయన యొక్క గొప్ప శ్రమలు – ఈ అపొస్తలుల కొరకు

ఆయన చాలా సమయము వెచ్చించినను అవి వారు ఎవరి యింటికి వారు చెదరిపోవునట్లు చేయును.

ఇక్కడ మనము చూచి చిత్రించినట్లు మరియు ఇతర వాక్యభాగములలో చూచినట్లు తన సత్యమును మరి స్పష్టముగా అర్థము చేసుకొనునట్లు మరియు ఆయన యందు నిజముగా విశ్వసించునట్లు మనకొరకు రక్షకుడైన యేసు ఎదురు చూస్తున్నాడు. ఆయన తనను ఎరుగనని తిరిగి అంగీకరించిన పేతురును క్షమించి మరియు అంగీకరించుట మాత్రమేకాదు గాని అపొస్తలులందరిని క్షమించి మరల అంగీకరించాడు. వారు కూడ ఒకప్పుడు ఆయనను అంగీకరింపనివారే.

ఆయన వారికొరకు ఏమిచేశాడో, మనకొరకు కూడ చేస్తాడు. యేసును మరియు ఆయన రక్షణను అడ్డగించే ఒకే ఒక విషయము ఏమనగా, మారుమనస్సుపొందుటకు ఇష్టపడకపోవడమే. మనము యూదాను జ్ఞాపకం చేసుకోవాలి. తను పశ్చాత్తాపపడలేదు మరియు పశ్చాత్తాపములేనట్టి నిరీక్షణ లేనివాడైయుంటాడు. యూదా జీవితము సొంతగా సృష్టించుకొన్నదై నిరీక్షణలేని ముగింపుగా ఉండెను, కాని పేతురు జీవితము క్రీస్తు సృజింపబడిన అంతములేని నిరీక్షణయై యుండెను. పశ్చాత్తాపపడు వ్యక్తి క్రీస్తు యొక్క శాశ్వత జీవంలోనికి ప్రవేశించగలడు.

## ఆయన తప్పకుండ పట్టుదలగలిగియున్నాడు

*మూడవదిగా, యేసు దైవ రక్షకుడుగా మనకొరకు పట్టుదల గలిగియున్నట్లు మనము చూస్తాము.* యేసు ఎప్పటికి నమ్మకమైన క్రీస్తు. అపొస్తలులు ఆయనను విడిచి పెడతారని మరియు ఒంటరిగా విడిచి పెడతారని యేసుకు తెలియును, కాని ఆయన వారితో యిలా చెప్పాడు, "అయితే తండ్రి నాతో ఉన్నాడు గనుక నేను ఒంటరిగా లేను" (16:32). ఆయన వెనుదిరుగడు ఎందుకనగా తన అత్యంత సన్నిహితులైన స్నేహితులు క్షేమమును వెదకుటకు చెదరిపోయియుండిరి, కాని ఆయన తాను ఒప్పుకొనిన ప్రణాళికను నెరవేర్చుటకు ముందుకు కదిలాడు, ఆయన చేయుచుండిన అంతటిలో తన తండ్రి తనతో ఉండెను. ఎలాగైనప్పటికీ మన పాపములకొరకు బలిగా క్రీస్తు తాను అర్పించుకొనినప్పుడు తండ్రియైన దేవుడు యేసుతో జతగా ఉండలేకపోయాడు; యేసు మాత్రమే చేయగలిగాడు. యేసు సిలువపై మన పాపమైనప్పుడు సహితము మరియు తండ్రి తన కుమారునినుండి వేరుగా ఉండవలసియుండెను (2 కొరింథీయులకు 5:21). యేసు తండ్రితో ఏకీభవమును నిలుపుకుంటాడు. తండ్రి యేసును లోకములోనికి పంపియుండెను. యేసు తండ్రి ప్రణాళికను అంగీకరించాడు మరియు ఎవరు ఆయనతో ఉన్నా లేకపోయినను, దానిని నిర్వహించుటకు తీర్మానించుకున్నాడు.

యేసు మనకొరకు సిలువయొద్దకు వెళ్ళుటను ఏదియు అడ్డగించలేకపోయెను; ఆయన యెరూషలేము వెళ్ళుటకు ఆయన ముఖమును సిద్ధముచేసుకొని మరియు సిలువను ఎదుర్కొనుటకు సిద్ధపడియుండెను. ఇప్పుడు తన ముఖమును తనను పట్టుకొనుట, కష్టములు మరియు సిలువ మరణముగుండ వెళ్ళుటకు సిద్ధపరచుకొనెను, అయినప్పటికీ, ఆయనయందు విశ్వాసముంచు వారిని రక్షించుట కొరకు దానిని చేయుటకు నిర్ణయించుకున్నాడు.

## ముగింపు

మనము ఎటువంటి రక్షకుని కల్గియున్నాము? మనకు స్పష్టముగా బోధించి మనకొరకు ఎదురుచూచు భవిష్యత్‌కొరకు సిద్ధపరచు వానిని మనము కల్గియున్నాము. మనకొరకు ఓపికగా ఎదురుచూచు అవగాహనను మరియు లోతైన విశ్వాసమును వృద్ధిచేసే వానిని మనము కల్గియున్నాము. అపాయమునుండి మరియు బాధనుండి రక్షణ కల్పించే వ్యక్తిని మనము కల్గియున్నాము. మనము ఆయనను కాదనినను ఆయన మనలను విడిచిపెట్టడు. మనము గ్రహించుటలో నెమ్మదిగా ఉన్నప్పుడు ఆయన ముందుకు కొనసాగడు. ఎవరు ఆయనతో లేనప్పుడు తనను తాను అర్పించుకొని ఈ గొప్ప రక్షణ పథకమును స్థాపించినాడు. ఆయన మనకు బోధిస్తాడు, మనతో సహనముగా ఉంటాడు, మరియు మనలను తప్పక శాశ్వత జీవములోనికి నడిపిస్తాడు, సంక్షిప్తముగా, మనతో స్పష్టముగా మాట్లాడే రక్షకుడు మనకున్నాడు, మనతో దీర్ఘకాలము బాధను అనుభవిస్తాడు, మరియు శాశ్వత విజయము ద్వారా మనలను చూచేవాడు మనకొరకు ఉన్నాడు.

---

*“యిదిగో మీలో ప్రతివాడును ఎవని యింటికి వాడు చెదరిపోయి నన్ను ఒంటరిగా విడిచిపెట్టు గడియ వచ్చుచున్నది, వచ్చేయున్నది; అయితే తండ్రి నాతో ఉన్నాడు గనుక నేను ఒంటరిగా లేను” (యోహాను 16:32).*

*“అప్పుడు వారందరు ఆయనను విడిచి పారిపోయిరి” (మార్కు 14:50).*

*“ఇంచుమించు మూడు గంటలప్పుడు యేసు – ఏలీ, ఏలీ, లామా సబక్తానీ అని బిగ్గరగా కేకవేసెను. ఆ మాటకు నా దేవా, నా దేవా నన్నెందుకు చెయి విడిచితివని అర్థము” (మత్తయి 27:46).*